# సూర్య

శుక్రవారం19 జనవరి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు




## కాంగ్రెస్ పార్టీకి" రుద్రరాజు" సేవలు భేష్

- ఘనంగా గిడుగు జన్మదిన వేడుకలు

- యువనేత అనిల్ కుమార్ రెడ్డి



**నెల్లూరు, మేజర్ న్యూస్** సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులుగా గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ పార్టీ నియమించడం అభినందనీయమని ఆ పార్టీ జిల్లా యువ నేత సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షులుగా గిడుగు సేవలను

మిగతా 2లో

## గంజాయి కేసులలో శిక్షలు కఠినం




2లో...






మిగతా 2లో

మిగతా 2లో

# తెలుగుజాతికి గర్వకారణం,ఎన్టీ రామారావు.

**- నర్తకి సెంటర్‌లో ఎన్టీఆర్‌కు ఘన నివాళి, భారీ ఎత్తున అన్నదానం**

**- దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలతో నివాళు లర్పించిన పలువురు ప్రముఖులు.**



**నెల్లూరు మేజర్ న్యూస్:**తెలుగుజాతి పేరును ప్రపంచవ్యాప్తంగా దశదిశాల వ్యాపింపజేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలు నెరవేర్చేందుకు ప్రతీ ఒక్కరం కృషి చేస్తామని, మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ అన్నారు.మహోన్నత వ్యక్తి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాలను నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలకు మాజీ మంత్రి నారాయణ గురువారం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఘనంగా ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. నెల్లూరు మినీబైపాస్‌రోడ్డులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీ రామారావు,28వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి నారాయణ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. జోహార్ ఎన్టీఆర్,జోహార్ అంటూ టీడీపీ నేతలు, కార్యకర్తలు నినాదాలు హోరెత్తించారు. ఎన్టీఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.నెల్లూరు మూలాపేట అలంకార్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి పొంగూరు నారాయణ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అక్కడి టీడీపీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్‌కు జోహార్లు చెప్పారు. ఎన్టీ రామారావు తెలుగు జాతికి గర్వ కారణమని కొనియాడారు. స్వర్గంలో ఉండే ఎన్టీ రామారావు ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. నెల్లూరులోని నవాబుపేట సెంటర్లో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో మాజీ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని నర్తకీసెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా వర్ధంతి కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ మంత్రి నారాయణ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు తాళ్లపాక రమేష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధలు ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల, పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జోహార్ ఎన్టీఆర్,జోహార్ అంటూ నినాదాలు హోరెత్తించారు. టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిధులు ప్రారంభించి.. పేదలకు అన్నదానం చేశారు.నెల్లూరు 13వ డివిజన్ యలంవారిదిన్నె, మిట్టపాలెం ప్రాంతాల్లోలి తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాలను మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. యలంవారిదిన్నె, మిట్టపాలెం ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మిట్టపాలెంలోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఓ దివ్యాంగుడికి 50 వేల రూపాయల విలువ చేసే బ్యాటరీ ట్రైసైకిల్‌ను అందజేశారు. యలంవారిదిన్నెలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. బడుగు, బలహీన వర్గాలు రాజకీయాల్లో ముందు వచ్చారంటే... దానికి పునాధి వేసింది తారక రామారావేనన్నారు. ఏ కులానికో, ఏ మతానికో,సంబంధించిన పార్టీ కాదని,పటిష్టమైన పునాది కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకి మరో మూడు నెలల్లో మరో పెద్ద పండుగ రాబోతుందని,ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరి ఆశీర్వాదాలు చంద్రబాబుకి ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు.

ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయన్నారు. పురుషులతో పాటు మహిళలకు ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చిన వ్యక్తి నందమూరి తారకరామారావు అని తెలిపారు. అతిత్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. ఎన్టీఆర్ ఆశీస్సులతో ఖచ్చితంగా ప్రజల కోరిక నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్, చంద్రబాబు అభిమానులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి" రుద్రరాజు" సేవలు భేష్

గుర్తించడం హర్షనీయం అన్నారు. రుద్రరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేత అనిల్ కుమార్ రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి, మెమొంటోను అందజేశారు. అనంతరం అనిల్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. గిడుగు రుద్ర రాజు వంటి క్రమశిక్షణ కలిగిన నేత నుండి ఎన్నో నేర్చుకున్నామని తెలిపారు. ఆయనతో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కష్టకాలంలో ఉన్న పార్టీని భుజాన వేసుకుని పార్టీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్లో తిరిగి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని చెప్పారు. ప్రస్తుత పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల, సి డబ్ల్యు సి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలను సాధించబోతున్నట్లు అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజుకు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి కేసులలో శిక్షలు కఠినం

**-గంజాయి ముఠా అరెస్ట్,**

**- నలుగురు ముద్దాయిలు అరెస్ట్-అడిషనల్ ఎస్పీ సౌజన్య.**



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని అయ్యప్ప గుడి వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక స్కోడా కార్ లో గంజాయి స్వాధీనం చేసుకున్నామని అడిషనల్ ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సౌజన్య మాట్లాడుతూ నలుగురు ముద్దాయిలను అరెస్టు చేశామని, 19.5 కేజీల గంజాయి , ఒక కారు, 4 మొబైల్ ఫోన్స్ ను స్వాధీనం చేసుకున్నావని తెలిపారు. స్వాధీనం విలువ సుమారు 9.35 లక్షలు ఉండవచ్చని చెప్పారు. జిల్లాను గంజాయి రహితగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. గంజాయి త్రాగిన, అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోబడతాయి. గంజాయి కేసులకు శిక్షలుకఠినంతరంగా ఉంటాయని పేర్కొన్నారు. చాకచక్యంగా ముద్దాయిలను అరెస్ట్ చేసిన డీయస్ఈ పోలీస్ టీమ్ సిఐ, నెల్లూరు వన్ సెబ్ సిఐ, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ



**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుడినరవ ఆరోగ్య ఉప కేంద్రాన్ని గురువారం జిల్లా టాస్కోర్స్ కమిటీ బృందం తనిఖీ నిర్వహించింది. ఈ సందర్భంగా టాస్కోర్స్ సభ్యులు రమేష్ ఏఎన్ఎం, ఎంఎల్డీహెచ్పీల రికార్డులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అం దజేశారు. క్షేత్రస్థాయిలో గర్భవతులు, బాలింతలు, కౌమార బాలికలకు అందుతున్న ఆరోగ్యసేవలను పరిశీలించారు. సిబ్బంది ఆరోగ్యఉప కేంద్రంలో అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలన్నారు. కేంద్రం నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి ఎం.శివకల్పన, ఆరోగ్య బోధకుడు వెంకటసుబ్బయ్య, ఆరోగ్య పర్యవేక్షకుడు చెన్నయ్య, ఎంఎలౌచ్పీలు జ్యోతి, మెర్సీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు పంటకాలలోకి దూసుకుపోయిన కారు..

**నలుగురికి తీవ్ర గాయాలు..**



**సంగం.మేజర్ న్యూస్.**సంగం బీరాపేరు బ్రిడ్జి సమీపం లోనీ జాతీయ రహదారి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి ప్రమాదవశాత్తు ఓ కారుగురువారం దూసుకెళ్లింది.కడప నుండి నెల్లూరు వైపు వెళ్తుండగా ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోవడం తో ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో కారు లో ఉన్న నలుగురు వ్యక్తులకు గాయాలవడం తో స్థానికులు, ప్రయాణికులు వెంటనే 108 లో ఆసుపత్రికి తరలించారు.ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నెల్లూరు వైపు వెళ్తూ ప్రమాదం జరిగిన స్థలం వద్ద ఆగి ప్రమాద తీవ్రత గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు.క్షతగాత్రులకు ఎలా ఉంది ,ఎక్కడికి తరలించారని ఆరా తీశారు. పెద్ద ప్రమాదం లేదని చెప్పడంతో ప్రమాద స్థలం నుండి బయలుదేరారు.

## బెదిరింపులకు బెదరం..



**ఉదయగిరి మేజర్ న్యూస్.**అంగన్వాడీలపై ప్రభుత్వం ఎన్నిరకాల బెదిరింపులకు గురిచేసినా సమ్మె ఆపే ప్రసక్తేలేదని, సీఎం జగన్మోహన్ రెడ్డి మేమో తేల్చుకొంటామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుజాతమ్మ, రెహానాబేగం పేర్కొన్నారు. గురువారం ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు సీడీపీవో పచ్చవ లావణ్యకు సంజాయిషీ నోటీసులు అందజేశారు. అనంతరం వారు విలేఖరులతో మాట్లాడుతూ పెరిగిన ధరలకు సమానంగా నేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రోజుల తరబడి సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు ప్రభుత్వం దిగివచ్చి తీపికబురు అందించాలన్నారు. ప్రభుత్వం సమ్మెను అణిచివేయాలని చూస్తే సహించేదిలేదన్నారు. అవసరమైతే న్యాయస్థానానికి వెళ్లయినా తేల్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కాకు వెంకటయ్య, రమణయ్య, మస్తానమ్మ, కొండమ్మ, ప్రమీల, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోరాడే వ్యక్తి డాక్టర్ మూల



**వింజమూరు మేజర్ న్యూస్**నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి పోరాడగల శక్తి ఉన్న వ్యక్తిగా డాక్టర్ మూల వెంకటరమణారెడ్డి ప్రజలలో నమ్మకాన్ని కలిగించ గలిగాడు ఆయన ఉదయగిరి నియోజకవర్గ పరిస్థితులలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు అనేక ప్రయాసలకు ఓర్చుకొని సుమారు 400లకు పైగా గ్రామాలను తిరిగి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుంటూ వారి పట్ల అభిమానాన్ని పెంచుకున్నాడు ఈ నియోజకవర్గానికి అవసరమైన త్రాగునీరు సాగునీరు రహదారుల ఏర్పాటు విద్య వైద్యం అభివృద్ధి పట్ల కృషి చేయనున్నట్లు ప్రజలకు తెలుపుతూ వారి అభిమానాన్ని చూరగొంటున్నాడు డాక్టర్ వెంకటరమణారెడ్డి ఉన్నత విద్యావంతుడుగా అనేక విధాలుగా ప్రజలకు తోడ్పడే వ్యక్తిగా తన యొక్క నైజాన్ని ప్రదర్శిస్తూ ప్రజల మనోభావాలను తెలుసుకుంటూ ముందడుగు వేస్తున్నాడు ముఖ్యంగా ఉదయగిరినియోజకవర్గం బాగా వెనుకబడిన మెట్ట ప్రాంతంగా ఉంది ఈ ప్రాంతానికి అవసరమైన సాగునీరు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఆ సాగునీటి సాధన కోసం తను కృషి చేయనున్నట్లు ప్రజలకు మాటిస్తున్నాడు నియోజకవర్గంలోని 8 మండలాలలోని దాదాపు అన్ని గ్రామాలను తిరిగి ఆ గ్రామ సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ఆ గ్రామ పెద్దలను పరిచయం చేసుకుంటూ ముందడుగు వేస్తున్నాడు ఆయన గొప్పగా సంపాదిస్తున్నప్పటికీ తన సంపాదన పక్కన పెట్టే ప్రజాసేవ చేయాలని ఆలోచనతో రాజకీయాలలోకి వచ్చినట్లు చెప్పుకొచ్చాడు ఆయన తన రాజకీయాలతో ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో ప్రజల మధ్యకు వచ్చినట్లు ఆయన తెలియజేస్తున్నారు.

## షర్మిల నియామకం పట్ల హర్షం..

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

## కొల్లూరు ప్రసాద్ యాదవ్..



**సంగం. మేజర్ న్యూస్.** రాష్ట్రకాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలను నియామకం పట్ల సంఘం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరు ప్రసాద్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఆమెను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాలుగా వైయస్ షర్మిలను నియమించడాన్నిఆయన హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ సామాన్యుడిని ఉన్నత స్థాయిలోగౌరవించడం,దూరదృష్టితో రాష్ట్ర దేశ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరు హర్షించదగ్గ నిర్ణయాలు తీసుకునే చారిత్రాత్మకఆసక్తికర రాజకీయాలను చేయడంతో కాంగ్రెస్ పార్టీకి పోటీ దేశంలో, రాష్ట్రంలోఎవరూ లేరని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగాపదవీ బాధ్యతలను చేపట్టిన నాటినుండి నేటి వరకు పార్టీని రాష్ట్రంలో బలోపేతంచేసేందుకు కృషి చేసిన పార్టీ సీడబ్ల్యూసీ స్థాయిలో గిడుగు రుద్రరాజును ప్రత్యేకఆహ్వానితులుగా ఎన్నిక చేసినందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,రాహుల్గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నూతన అధ్యక్షురాలిగాఎన్నికైన వైఎస్ షర్మిల కూడా ప్రస్తుత రాజకీయ పార్టీలు ప్రజలను చిన్నాభిన్నంచేస్తున్న తీరును రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యే రీతిలో బహిర్గతం చేసి దివంగతమహానేత వైఎస్సార్ బిడ్డగా ప్రతిఒక్కరినీ కలుపుకుపోతూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# జన హృదయ నేత ఎన్టీఆర్ కు ఘన నివాళులు



**కొండాపురం, మేజర్ న్యూస్:** జన హృదయ నేత, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నాడు కొండాపురం నందు తెదేపా మండల కన్వీనర్ మావిళ్ళపల్లి ఓంకారం ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వందలాదిమంది కార్యకర్తలు, అభిమానుల మధ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఓంకారం మాట్లాడుతూ ఎన్టీఆర్ మరణించి 28 ఏళ్లు అవుతున్నా కోట్లాది తెలుగువారి గుండెల్లో నేటికీ జీవిస్తున్నారని అన్నారు. పార్టీని స్థాపించిన కొద్ది కాలంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి సంక్షేమ పాలన అందించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అన్నాడు. పేదలకు కూడు ,గుడ్డ అందించడంతోపాటు సామాజిక న్యాయం చేయాలనేది ఎన్టీఆర్ ప్రధాన ఆశయం అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు పక్కా ఇల్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే రాబోవు శాసనసభ ఎన్నికల్లో తెదేపా, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలన్నారు. నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చూసేవరకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు.అనంతరం కార్యకర్తలు అదిమూర్తి పురం తరలివెళ్లి అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో భీమవరపాడు మాజీ సర్పంచ్ చాగంటి కృష్ణ యారవ కిష్టయ్య చెరుకూరు వెంకటాద్రి నాయుడు సర్పంచ్ మాచర్ల పొలినేనీ రమేష్ నర్రా చెంచునాయుడు నర్రా నారాయణ గద్దె రాగయ్య తదితరులు ఉన్నారు

# టోర్నమెంట్ విజేత మొలకలపూడి,రన్నర్స్ గా గూడూరు జట్లు.

## మొలకలపూడి టోర్నమెంట్ విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన సుంకర కృష్ణ యాదవ్.

**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం మొలకలపూడి యూత్ ఆధ్వర్యంలో 2024 సంక్రాంతి సంబురాల్లో భాగంగా బుధవారం సాయంత్రం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్లో మొలకలపూడి జట్టు విజయం సాధించి మొదటి స్థానం దక్కించుకోగా,గూడూరు జట్టు రెండో స్థానంలో నిలిచింది.టోర్నమెంట్ విజేతలకు స్థానిక యువ నాయకులు సుంకర కృష్ణ యాదవ్ చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు.టోర్నమెంట్లో 15కు పైగా తలపడ్డ జట్టులలో ఫైనల్ కు చేరిన మొలకలపూడి,గూడూరు జట్టులు బుధవారం తలపడ్డాయి. మొలకలపూడి జట్టు విజేతగా నిలిచి మొదటి బహుమతి 20వేల116 రూపాయలు,ట్రోఫీ కప్పును సొంతం చేసుకుంది. రెండో స్థానంలో నిలిచిన గూడూరు జట్టు 10వేల116 రూపాయలు అందుకోగా,బెస్ట్ బ్యాట్స్మెన్ గా గూడూరు టీంకు చెందిన ప్రవర్ధన్,బెస్ట్ బౌలర్ గా ఆసిఫ్,బెస్ట్ ప్లేయర్,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా చల్లా శ్రీనివాసులు బహుమతులు అందుకున్నారు.మొదటి బహుమతిని దాత సుంకర కృష్ణ యాదవ్,దొడ్డగ వెంకటరమణయ్య,రెండో బహుమతిని సుంకర బాలాజీ,నారాయణ,దొడ్డగ సురేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.గత 15 సంవత్సరాలుగా మొలకలపూడి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టోర్నమెంట్ ను విజయవంతంగా పూర్తి చేసుకునేందుకు



సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మొలకలపూడి క్రీడాకారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేమన సాహిత్యం వెలకట్టలేనిది : చంద్రశేఖర్ రెడ్డి

## - నేడు ప్రజా కవి వేమన జయంతి






**కొండాపురం , మేజర్ న్యూస్ ::** ప్రజా కవి యోగివేమన జయంతి నేడు. ఈ సందర్భంగా గురువారం సీనియర్ ఉపాధ్యాయుడు, భాషాభిమాని చల్లా చంద్రశేఖర్ రెడ్డి వేమన గురించి మేజర్ న్యూస్ ప్రతినిధికి ఇలా తెలిపారు. వేమనహా1652–1730 మధ్యకాలంలో జీవించిన వేమన సంఘ సంస్కర్త, మానవతావాది. కొండవీటి రెడ్డి రాజుల వంశానికి చెందిన వేమన జీవితంలో భోగికి యోగికి మధ్య జరిగిన సంఘర్షణ నుంచి పద్య రూపంలో వెలువడిన తత్వం ప్రజల నాలుకలపై చిరస్థాయిగా నిలిచింది. పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో చిన్న చిన్న పదాలతో ఆయన చెప్పిన పద్యాలు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశాయి. వేమన పద్యాలలో ఎక్కువగా లోక నీతులు, సామాజిక రీతులు, సామాజిక చైతన్యానికి సంబంధించిన అంశాలే ఉంటాయి. ఆయన ఆటవెలది పద్యాలు ప్రజల హృదయాలను హత్తుకునేట్లు ఉంటాయి. లోకాన్ని మెప్పించిన వేమన పద్యాలు ఒక్కసారి వింటే జీవితాంతం గుర్తుండిపోతాయి. వెలకట్టలేని వేమన సాహిత్యాన్ని వెలుగులోనికి తెచ్చిన ఘనత ఆంగ్లేయ అధికారి సిపి బ్రౌన్ కు దక్కుతుంది. ఆయన దేశమంతా తిరిగి వేలాది వేమన పద్యాలను సేకరించి గ్రంథస్థం చేశారు. వేమన పద్యాలు పలు ఇతర భాషల్లోకి అనువదించారు. తెలుగు భాషకు ఖండాంతర ఖ్యాతిని ఆర్జించి పెట్టిన సుప్రసిద్ధ కవి వేమన. అనంతపురం జిల్లాకు చెందిన వేమన ఫౌండేషన్ గత రెండేళ్లుగా రెండు తెలుగు రాష్ట్రాలలోని విద్యార్థులకు వేమన శతక పద్య పోటీలు నిర్వహించి బహుమతులను అందజేస్తుంది

# ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** జనహృదయనేత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను ఏఎస్పేట మండలంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏఎస్పేటలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అబ్బూరి రమేష్ నాయుడు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ మండల నాయకులు నంది వివేకానంద రెడ్డి కంచర్ల శ్రీహరి నాయుడు డాక్టర్ షేక్ ఖాజా మియా వాకిచర్ల వీర ప్రతాప్ నీలం గోవిందయ్య ఏఎస్పేట ఎంపీటీసీ భర్త అప్జల్ కైపు వెంకటరమణారెడ్డి మాలకొండ రెడ్డి అల్లంపాటి వెంకటకృష్ణారెడ్డి కంచర్ల శ్రీధర్ ఎస్ దాని నజీర్ అజ్మత్ మహబూబ్ బాషా ప్రసాద్ డాక్టర్ షేక్ సిరాజ్ నారే వెంకటరావు మనోజ్ కలాం మండలంలోని టిడిపి కార్యకర్తలు నాయకులు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీలపట్ల ఇంతటి నిర్లక్ష్యం దుర్మార్గం -38వరోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం ఇంతగా నిర్లక్ష్యం వహించడం, కక్షసాధింపుగా వ్యవహరిస్తుండడం అత్యంత దుర్మార్గమని యూనియన్ నాయకులు, సిపిఎం నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీనుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె గురువారానికి 38వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు, సిపిఎం నాయకులు ఆత్మకూరు నాగయ్య, కె.డేవిడ్‌రాజు తదితరులు ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు 38రోజులుగా సమ్మె చేస్తున్నారని, అయినా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఎస్మాచట్టం ప్రయోగించడం, షోకాజ్‌నోటీసులు జారీచేయడం తదితర విదాలుగా ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని తదితర డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌సేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## కరటంపాడులో ఘనంగా ఎన్టీయార్ వర్ధంతి వేడుకలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం కరటంపాడులో రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకులు,దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీయార్ విగ్రహానికి కన్నబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీయార్ జీవిత విశేషాలను గురించి కన్నబాబు వివరించి స్మరించుకున్నారు. రాష్ట్రంలో అనేకానేక సంక్షేమ పథకాలు రూపొందించి అమలుచేసిన నేత, అనేక సంస్కరణలు తెచ్చిన మహానేత, సినీరంగంలో అశేషాభిమానం చూరగొన్న కథానాయకుడు ఎన్‌టి రామారావు అని కన్నబాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, టిడిపి నేత గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, సర్పంచ్ పూనుగుంట రేవతి, ఉపసర్పంచ్ ఖాదర్, ఏఎస్‌పేట మండల టిడిపి అధ్యక్షుడు అబ్బూరు రమేష్‌నాయుడు, మండల టిడిపి మైనారిటిసెల్ కార్యదర్శి నజీర్, నాయకులు జబ్బార్‌ఖాన్, సుభాని, చెన్నయ్య, గౌస్‌ఖాన్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అశేషప్రజల అభిమాననేత,కథానాయకుడు -ఎన్‌టియార్

### -సంక్షేమాల,సంస్కరణల ప్రజానాయకుడు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సినీరంగంలో అన్నిరకాల విభిన్నపాత్రలు పోషించి అశేషప్రజాదరణపొందిన కథానాయకుడు, రాజకీయరంగంలో అనేక సంస్కరణలు,అభివృద్ధి,సంక్షేమాలతో విశేషాదరణపొందిన ప్రజానాయకుడు దివంగత ఎన్‌టి రామారావు అని ఆత్మకూరుకు చెందిన తెలుగుదేశం నాయకులు కొనియాడారు.గురువారం ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద దివంగత ఎన్టీ రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక టిడిపి నాయకులు పెద్దఎత్తున వేడుకగా నిర్వహించారు. తెలుగుజాతి, ప్రతిష్టను,ఖ్యాతిని, గౌరవాన్ని, ప్రాధాన్యతను, దశదిశలా వ్యాపింపజేసి అంతర్జాతీయస్థాయిలో తెలుగువారికి గుర్తింపు లభింపజేసిన యుగపురుషుడు, సినీహీరో, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, పార్టీ ఏర్పాటుచేసిన 9నెలలకే అధికారం చేపట్టిన నందమూరి తారకరామారావు అందరిమదిలో చిరస్మరణీయుడని, ఆయనను స్మరించుకోవడం అందరి కర్తవ్యమని ఆత్మకూరుకు చెందిన టిడిపి పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, పలువురు తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. నాయకులంతా తొలుత దివంగత ఎన్టీయార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు,పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి,ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు తదితరులు ప్రసంగించారు. ఈసందర్భంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్థవ్యస్థంగా ఉన్న తరుణంలో 1982లో సినిమాహీరోగా రాణిస్తున్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా ప్రయాణించి ప్రచారం సాగించి 9నెలల వ్యవధిలోనే వచ్చి,న ఎన్నికల్లో తలపడి అధికారం చేజిక్కించుకున్న ఘనత ఎన్టీయార్‌దేనని వారు పేర్కొన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాక భారతదేశ చరిత్రలోఎక్కడా ఎన్నడూ లేని విధంగా మాండలికవిధానం, ఏకగవాక్షవిధానం, విద్యుత్‌శ్లాబ్‌విధానం, పటేల్,పట్వారి వ్యవస్థ రద్దు తదితర అనేక పాలనాపరమైన సంస్కరణలు తెచ్చి ప్రజలకు పాలన చేరువచేశారని, పేదల సంక్షేమం కోసం 2రూపాయలకే కిలోబియ్యం పథకం, 25రూపాయలకే జనతావస్త్రాలు, పక్కాగృహాలు తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, యువతను రాజకీయంగా ప్రోత్సహించారని, మహిళకు ఆస్థిహక్కు కల్పించారని వారు పేర్కొన్నారు. ఈరాష్ట్ర పాలనలో తనదైన ముద్రవేసుకొని అన్నివర్గాల ఆదరణ పొందిన రామారావు అందరి మదిలో చెరగనిముద్రవేసి చిరస్మరణీయుడుగా నిలిచారని వారు పేర్కొంటూ ఎన్టీయార్ సేవలను కొనియాడారు. ఎన్టీయార్ ఆశయసాధనకు కృషి చేస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శులు నారా చంద్రబాబునాయుడు, నారాలోకేష్‌బాబుల సారథ్యంలో టిడిపికి గత వైభవం తెచ్చేలా అందరూ ఈవర్ధంతి స్ఫూర్తిగా కృషి చేయాల్సి ఉందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం నాయకుడు చంద్రా వెంకటసుబ్బా నాయుడు,మున్సిపల్ కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులునాయుడు,మండల తెలుగుయువత అధ్యక్షుడు తలచీరుబాబునాయుడు, తెలుగుమహిళ జిల్లా అధికారప్రతినిధి కె.రమణమ్మ, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ,టిడిపి నాయకులు గోరీషబ్బీర్, దాసరిమధుసూధనరావు, తోడేటి పెంచలయ్య, వడ్లమూడి వజ్రమ్మ, కోటేశ్వరి, సుసీల, పయ్యావుల మారుతీనాయుడు, పాలేటి శేషారెడ్డి, తాటిపర్తి పెంచలయ్య, ప్రవీణ్, నాగినేని పెంచలనాయుడు, నెవఎజూనెతీ నెమోఅష్త్రఅ, సాబ్జాన్, మారెళ్ళ శంకర్‌రెడ్డి, వై.సురేష్‌రెడ్డి, కాపా వెంకటసుబ్బయ్య, దాసరి బాలకృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# షోకాజ్‌నోటీసులకు అంగన్‌వాడీల సంజాయిషీలు







**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్‌నోటీసులకు గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తమ సంజాయిషీపత్రాలను స్థానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలతకు అందజేశారు. న్యాయమైన కోర్కెల సాధనకోసం అంగన్‌వాడీలు గతనెల12వతేదీనుండి 38రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. కాగా ప్రభుత్వం ఆకోర్కెలను ఆమోదించకుండా తొలుత అంగన్‌వాడీకేంద్రాల తాళాలను పగులగొట్టి సచివాలయ సిబ్బందిద్వారా నిర్వహించేలా చూడగా ఫలించలేదు. అనంతరం ఈనెల5వేదీలోగా అందరూ విధుల్లో చేరకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా అంగన్‌వాడీలు ఏమాత్రం అంగీకరించకుండా సమ్మెను కొనసాగించసాగారు. తదనంతరం ప్రభుత్వం వారిపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించారు. వారందరికీ సిడిపివోల ద్వారా షోకాజ్‌నోటీసులు అందజేశారు. అయినా అంగన్‌వాడీలు తమ కోర్కెలను ఆమోదించాల్సిందే అంటూ సమ్మె కొనసాగిస్తూ ప్రభుత్వం ఇచ్చిన గడువుమేరకు వారంతా గురువారం తమకందిన షోకాజ్‌నోటీసులకు సంజాయిషీలు రాతపూర్వకంగా సిడిపివోకు అందజేశారు. ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆత్మకూరు అర్బన్, రూరల్, ఏఎస్‌పేట, చేజర్ల, సంగం మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులందరూ ర్యాలీగా కార్యాలయంకు వెళ్లి సంజాయిషీ పత్రాలను సిడిపివో సునీలతకు అందజేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్‌యూనియన్ ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి పి.రాధ, సెక్టారులీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌సేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

### వాయిదా -సిడిపివో సునీలత



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీల ఖాళీపోస్టుల భర్తీకిగాను దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల19వతేదీ శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జరగాల్సిన ఇంటర్వ్యూలు అనివార్యకారణాలవలన వాయిదా పడ్డాయని స్థానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రాజెక్టుపరిధిలోని ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఒక కార్యకర్త పోస్టు, సంగం మండలం వీర్లగుడిపాడు, చేజర్ల మండలం నెర్నూరు, చేజర్లకండ్రిక, ఆత్మకూరు మండలం కరటంపాడు మెయిన్, నువ్వురుపాడు ఎస్‌సికాలనీ, సంగం మండలం జెండాదిబ్బ ఎస్‌టి, జంగాలదొరువు, చేజర్ల మండలం చేజర్ల-1 అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకుల పోస్టులు ఖాళీలుండగా గత నెల19వతేదీలోగా దరఖాస్తులు చేసుకునేలా నోటిఫికేషన్ జారీచేయగా పలువురు అభ్యర్థులు దరఖాస్తులు చేశారన్నారు. వారికి ఇటీవల కాల్‌లెటర్స్ కూడా అందజేశామని సునీలత పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులందరూ ఈనెల19వతేదీన ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 10గంటలకు జరుగనున్న ఇంటర్వ్యూలు సోమవారానికి వాయిదా పడ్డాయని, ఈనెల22వతేదీ సోమవారం మధ్యాహ్నం 2గంటలకు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జరుగుతాయని, అభ్యర్థులు గమనించి సోమవారం ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సునీలత కోరారు.

## టిడిపిని స్థాపించిన 9 నెలల్లో సీఎం అయిన ఘనత ఎన్టీఆర్ దే - మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందని మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గురువారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు ప్రజల ఆరాధ్య దేవుడు నందమూరి తారక రామారావు అప్పటి కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ఎదిరించి 9 నెలల కాల వ్యవధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి చేపట్టి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసి, తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనయాడారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను అంతమొందించే సమయం ఆసన్నమైందని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్,నానాజీ, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం బేటి విజయభాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పసల గంగా ప్రసాద్, శ్రీనివాసులు నాయుడు పేరం శెట్టి శ్రీరామ్ ప్రసాద్, అవధానం సుధీర్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం

## ఉద్యోగ భద్రత కల్పించాలి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** 38 రోజులుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం చేస్తున్న అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముకుంద అన్నారు.అంగన్వాడి కార్మికుల నిరవధిక సమ్మె 38వ రోజుఈ నేపథ్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద కబడి పోటీలు నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు.సిఐటియు జిల్లా కార్యదర్శి ముకుందా,అంగన్వాడి ప్రాజెక్టు నెలల శ్యామలమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల సవతి తల్లి ప్రేమ పోషిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికీ రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం చర్చల పేరుతో ఆరు సార్లు పిలిచి సమస్యలు పరిష్కారం చేయకుండా కాలయాపనకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. అంగన్వాడి కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా తో దౌర్జన్యాలతో భయపెట్టాలి అనుకోవడం ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం వారు పేర్కొన్నారు.అంగన్వాడీ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కనీస వేతనం 26,000 సమాన పనికి సమాన వేతనం ఇచ్చేవరకు పోరాటాన్ని తీవ్రతను చేస్తామని వారు హెచ్చరించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి పట్టుదలకు పోకుండా అంగన్వాడీ కార్మికులను చర్చిలో పిలిచి సమస్యలు పరిష్కార అయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అంతకుముందు అంగన్వాడీ కార్యకర్తలు కబడ్డీ పోటీలు నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు సంధ్య, నాగమ్మ,కళావతి,రూప,పుష్పలత,తదితరులు పాల్గొన్నారు.

# మూడవరోజు ఏటి పండగలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య







స్వర్ణముఖి నదికి సంక్రాంతి శోభ.

## ప్రజలలో హుషారు నింపిన ఏటి పండగ.

## జబర్దస్త్ నటుల రాకతో యువతలో పూనకాలు

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండుకళ్ళుగా పరిపాలన సాగించి ప్రజల మన్ననలు అందుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా తనను రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోరారు. గురువారం మూడవరోజు సాయంత్రం కూడా గత నాలుగు సంవత్సరములుగా ఎంతో హుషారుగా నాయుడుపేట వద్ద గల స్వర్ణముఖి నదిలో సంక్రాంతి పర్వదిన శుభ సందర్భంగా పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఏటి పండుగ ఈ సంవత్సరం కూడా హుషారుగా నిర్వహిస్తున్నారు.శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా నిన్నటి దినం ప్రారంభమైన ఏటి పండుగ రెండవ రోజు ఈటీవీ జబర్దస్త్ ప్రోగ్రామ్ నటీనటులు రావడంతో బుధవారం నాడు ఏటి పండగలో కొత్త జోష్ నింపిందని చెప్పవచ్చు. పిల్లలు పెద్దలతో పాటు సకుటుంబ సమేతంగా సాయంత్రం నాలుగు గంటల నుండి నాయుడుపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఏటి వద్దకు చేరుకోవడం మొదలైంది. నాయుడుపేట మున్సిపల్ శాఖ ఏటి వద్ద ప్రజలకు అవసరమైన వివిధ రకాల ఏర్పాట్లను నిర్వహించడం పట్ల సందర్శకులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాల కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. సంక్షేమ సారధిగా,అభివృద్ధి ప్రదాతగా పరిపాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. అంగరంగ వైభవంగా ఏటి పండుగ నిర్వహిస్తున్న నాయుడుపేట మున్సిపాలిటీ పాలకవర్గాన్ని, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,సీనియర్ వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు దారా రవి, కావేరిపాకం అశోక్ కుమార్, షేక్ షబ్బీర్ ,చదలవాడ కుమార్, సూళ్లూరుపేట ఎంపీపీఅనిల్ రెడ్డి, మాజీ ఎన్ టి సి బి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మావులపాటి మహేష్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య, వైసిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి ఈదారత్నశ్రీ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పాదర్తి హరినాద్ రెడ్డి, వైసిపి నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, అన్నమేడు చంద్రారెడ్డి,షేక్ రహంతుల్లా,చేవూరు చెంగయ్య, చెందేటి వెంకటేశ్వర్లు,పేర్నాటి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## కులగణన సర్వేకు పట్టణ ప్రజలు సహకరించాలి-మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నుండి జరుగునున్న కుల గణన సర్వే కార్యక్రమానికి మున్సిపాలిటీ ప్రజలు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు మున్సిపాలిటీలో కుల గణన సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కులగణన సర్వే చేసేందుకు నోడల్ అధికారులను ససివాల సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. కుల గణన నిర్వహించేందుకు తమ ఇళ్లకు వచ్చే సర్వే సిబ్బందికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

# మోటారు వాహనాల దొంగలను అరెస్ట్ చేసిన నాయుడుపేట పోలీసులు.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**చెడు వ్యసనాలకు లోనై పక్కదారి పడుతున్న యువత అనేక రకాల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, కనుక ప్రతి తల్లిదండ్రి తమతమ పిల్లల ప్రవర్తనలోని మార్పులను గమనించుకుంటూ వారిని సరైన మార్గంలో నడిచే విధంగా తీర్చిదిద్దుకోవాలని నాయుడుపేట డిఎస్పి ఎం రాజగోపాల్ రెడ్డి కోరారు. నాయుడుపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు గురువారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నాయుడుపేట పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ఇటీవల మోటార్ వాహనాల దొంగతనాలు ఎక్కువగా తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో నాయుడుపేట డిఎస్పి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయుడుపేట సీఐ జగన్మోహన్రావు మరియు నాయుడుపేట ఎస్సైలు ఎం రఘునాథ్ బీసీ కృష్ణయ్య కల్లకూరు ఎస్సై శ్రీకాంత్ మరియు నాయుడుపేట హెడ్ కానిస్టేబుల్ కరీం మస్తాన్ కానిస్టేబుల్ కుమార రాజా మునిశేఖర్ దయాకర్ మరియు భాను తేజలతో కూడిన బృందం టీం గా ఏర్పడి ప్రత్యేక నిఘా పెంచి నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఆర్కాట్ రాజేష్ 19 సంవత్సరాల వయసు చిత్తూరు ముని శంకర్ 20 సంవత్సరాల వయసు వేణుబాబు బాలకృష్ణ 25 సంవత్సరాల వయసు మరియు ఒక బాల నేరస్థుడు కలిసి బృందంగా ఏర్పడి



మోటార్ వాహనాలను దొంగతనం చేసేవారు. పోలీసులు వీరి వద్ద నుండి సుమారు 9 మోటార్ సైకిల్ ను వీటి విలువ సుమారుగా 8 లక్షల రూపాయలు విలువచేసే మోటార్ సైకిలను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కృషి చేసిన తమ శాఖ సిబ్బందికి అభినందనలు తెలుపుతూ రివార్డుల కోసం వారి పేర్లను ఎంపిక చేశామని పేర్కొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్.



### ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు నేడు అమలు అవుతున్నాయి..

### మండల టిడిపి అధ్యక్షులు. గుండ్లపల్లి శ్రీనివాసు యాదవ్.

### జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి. బాణా శ్రీనివాసులు రెడ్డి..

**సంగం.మేజర్ న్యూస్.** నాడు ఎన్టీ రామారావు అమలు చేసిన పథకాలే నేడు దేశమంతా అమలవుతున్నాయి, ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మండల టిడిపి అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస యాదవ్, జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి బాన శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సంఘం ఎన్టీఆర్ జంక్షన్ వద్ద నందమూరి తారక రామారావు వర్ధంతిని ఘనంగా గురువారం నిర్వహించారు. అనంతరం ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ పేదవాడి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ సమకూర్చాలనే ఆలోచన చేసి వాటిని సమకూర్చిన మొదటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్అని తెలియజేశారు.యువతకు,బడుగు బలహీన వర్గాలకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదించిన గొప్ప నాయకుడు. అని కొనియాడారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించామని గర్వంగాఉందన్నారు... తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారం లోకి వచ్చి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు.అని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఈరోజు దేశమంతా అమలుఅవుతున్నాయి,.దేశంలోనే మొట్టమొదటి సారిగా ఆయన మన రాష్ట్రంలో వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు పెన్షన్లు ప్రవేశపెట్టారు అని అన్నారు రాష్ట్ర ప్రజల కోసంరెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు,సగం ధరకే చీర,దోవతి పథకాలు ప్రవేశ పెట్టారుఅని అన్నారు. వంద రోజుల్లోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు. ఆత్మకూరు టిడిపి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కొర్రపాటి మంజుల నాయుడు,ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్.కె రసూల్,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎస్ కే బాబు, వెంకటేశ్వర నాయుడు, కాకు వెంకటేశ్వర్లు యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొట్టికాటి రవీంద్రారెడ్డిని పరామర్శించిన పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి,పలువురు నాయకులు.



**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం మొలకలపూడికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డిని వైకాపా రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి,సిద్ధవరం పిఏసిఎస్ అధ్యక్షులు రాధా కృష్ణారెడ్డి,వైకాపా సీనియర్ నాయకులు సాయిరెడ్డిలు బుధవారం పరామర్శించారు. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న రవీంద్రారెడ్డి బెంగళూరులో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకుని, మొలకలపూడిలో విశ్రాంతి తీసుకుంటున్నారు.బుధవారం చిట్టమూరు మండలం మొలకలపూడికి విచ్చేసి రవీంద్రారెడ్డిని పరామర్శించి, ఆరోగ్య సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తోడుగా ఉంటూ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న రవీంద్రారెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆరోగ్యంగా త్వరగా కోలుకుని చురుకైన రాజకీయాలలో అందరికీ అందుబాటులో ఉండేలా భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు.

## పేదవాడి భరోసా జగనన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు ,కార్పొరేటర్ మొయిళ్ల గౌరి



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** పెద్దలు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారి సూచనల మేరకు కొత్త గా మంజూరు అయిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసిన నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు ,కార్పొరేటర్ మొయిళ్ల గౌరి సురేష్ రెడ్డి.గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కొందరికే అందేవి. సీఎం వైయస్ జగన్ పాలనలో పార్టీలకు అతీతంగా.. కులం, మతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమం అందిస్తున్నారు. అర్హత ఉండి ఏ కారణంచేతైనా అందకపోయినా వాలంటీర్ సహకారంతో దరఖాస్తు చేస్తే.. 6 నెలల్లో వస్తాయన్న భరోసా ప్రజల్లో ఉంది.పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వడానికి వీల్లేదనే నాయకులున్న ఈ రోజుల్లో.. సంక్షేమ క్యాలెండర్ ఒకటి విడుదల చేసి తంచన్గా లబ్ధిదారులకూ సంక్షేమ లబ్ధి అందించడం మాత్రమే కాకుండా ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం ఇచ్చి లబ్ధిని అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం.అర్హులైన ఒక్కరికీ ఏ ఒక్కటీ మిస్ కాకుండా అత్యంత పకడ్బందీగా అందరికీ అన్నీ అందేలా చేస్తోన్న ప్రభుత్వం. వందకు వంద శాతం సంక్షేమ ఫలాలను అందించాలన్న కృత నిశ్చయంతో ఉన్న ఏకైక ప్రభుత్వం.. జగనన్న సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ మాత్రమే .ఈ కార్యక్రమంలో జె.సి.స్ మండల ఇంచార్జ్ మొయిళ్ల సురేష్ రెడ్డి సచివాలయ కన్వీనర్లు వెంకట రత్నం,సుబ్బారెడ్డి సిబ్బంది,వాలంటీర్స్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అద్దెపూడి గ్రామశక్తి ఉత్సవం.



**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం, ఉప్పలమర్తి పంచాయతీ,అద్దెపూడి గ్రామ దేవత శక్తి అమ్మ ఉత్సవాలను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాల,పొట్టేళ్లపొంగళ్ళు పెట్టి నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామ శక్తి అమ్మవారిని ప్రత్యేక అర్చి,పుష్పాలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పొంగళ్ళు పొంగించి, అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు నిర్వాహకులు తీర్థ, ప్రసాదాలను పంచిపెట్టారు.

# ఎంపీ ఆదాల ఆదేశాలతో నుడా పార్క్ పరిశీలన

### పార్కును సందర్శించిన మేయర్, నుడా చైర్మన్, విజయ డైరీ చైర్మన్

### మౌలిక వసతుల ఏర్పాటుపై చర్చ

### పార్కు స్థితిగతులను ఎంపీ ఆదాలకు వివరించిన కొండ్రెడ్డి

### ఫిబ్రవరి నెలలో పార్కు ఓపెనింగ్ కు చురుగ్గా ఏర్పాట్లు



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....** కొన్ని సంవత్సరాలుగా ప్రారంభోత్సవానికి నోచుకోక, ప్రజలకు ఉపయోగపడకుండా పెండింగ్ లో ఉన్న నుడా పార్కును ఉపయోగములోకి తీసుకొచ్చేందుకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టిసారించారు ఈ నేపథ్యంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి తదితరులు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 19 డివిజన్లోని అన్నమయ్య సర్కిల్ సమీపములోని నుడా పార్కును స్థానిక డివిజన్ నాయకులు పచ్చ రవి, వారాల లక్ష్మీనారాయణ, కొండేటి శివారెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు ముదియాల రామిరెడ్డి, కొండేటి రఘురాంరెడ్డి, జల్లి కుమార్లదితలతో కలిసి సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. పార్కులో అసంపూర్ణంగా మిగిలి ఉన్న, ఇంకా అభివృద్ధి చేయవలసిన పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. పార్కు స్థితిగతులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి అక్కడ నుండి విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఫోన్లో వివరించడం జరిగింది. పార్కును డెవలప్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏ అభివృద్ధి కార్యక్రమాలు అవసరమౌతాయో ఆ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ నుడా ఆధ్వర్యంలో ఏర్పాటైన పార్కును త్వరితగతిన పూర్తిచేసి ఫిబ్రవరి నెల 5వ తారీఖులోపు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. నుడా పార్కు స్థితిగతులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి వివరించడం జరిగిందని, ఎంపీ ఆదేశాల మేరకు ప్రారంభానికి నోచుకోని నుడా స్పోర్ట్స్ పార్కును సందర్శించి పరిశీలించడం జరిగినదన్నారు. నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు 19 డివిజన్లోని అన్నమయ్య సర్కిల్ లో ఉన్న నుడా పార్కును పరిశీలించడం జరిగిందని, ఈ పార్కును ఫిబ్రవరి 5వ తేదీ లోపు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను అధికారులతో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇప్పటికే చర్చించడం జరిగిందన్నారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం చేయాలని సంకల్పించారని నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, వైఎస్ఆర్పి సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, యేసునాయుడు, పిండి సురేష్, బెజవాడ మేఘనాథ్ సింగ్, యాకసిరి శరత్ చంద్ర, కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, దారా వంశీ, కార్పొరేషన్, నుడా అధికారులు, సిబ్బంది, స్థానిక వైఎస్ఆర్పి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

### విజేతలకు బహుమతులు అందజేసిన గుంజి నాగభూషణ్

**నెల్లూరు మేజర్ న్యూస్** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని పల్లా పల్లి వడ్డీ పాలెంలో మూడు రోజులు పాటు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.సంక్రాంతి సంబరాల్లో భాగంగా గుంజి నరసింహారావు,గుంజి నాగభూషణ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆటలు పోటీలు, మహిళలకు ముగ్గులు పోటీలు, యువకులకు క్రికెట్ వాలీబాల్, పెద్దలకు వేగపు నడక, తాడు లాగడం వంటి ఇతర క్రీడలు నిర్వహించి క్రీడల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి గుంజి నాగభూషణ్,భాస్కర్ చేతుల మీదగా ప్రత్యేక బహుమతులు అందజేయడమే కాకుండా క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పిల్లలకు,విద్యకు అవసరమయ్యే ప్యాడ్స్, స్కేల్స్, లంచ్ హాట్ బాక్స్, మహిళలకు శారీలు అందజేశారు. ఈ సందర్భంగా గుంజి నాగభూషణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాని జయప్రదం చేయడానికి ఎంతగానో సహాయ సహకారాలు అందించిన, బి హరికృష్ణ, జి గోపి, జి రామచంద్ర, బి అనిల్ కుమార్, ఎం రవికుమార్, జి రామకృష్ణ, జి హరిబాబు, ఎం నాగార్జున,జి నాగార్జున, ఆలకుంట కార్తీక్, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పల్లా పల్లి వడ్డీ పాలెంలో భారీ ఎత్తున మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు.

# 30 లక్షలతో నిర్మించిన సి.సి. రోడ్లు, డ్రైన్లను మంత్రి ప్రారంభించారు- మంత్రి కాకాని.



**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలోని మొగళ్ళురు గ్రామంలో 30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు డ్రైనేజీ లను గురువారం మంత్రి కాకాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వర్షాల వల్ల వెంకటాచలం, తోటపల్లి గూడూరు మండలాలు లో పంటలు బాగా దెబ్బతిన్నాయని, ఆ రైతులను ఆదుకునే దిశగా చర్యలు చేపట్టామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను, సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్లు, పాఠశాల మరమ్మత్తులు, అంగన్వాడి భవనాలు, పేదలకు ఇల్లు నిర్మించడం వంటి పనులకు శ్రీకారం చుట్టామన్నారు.ఒక్క మొగాళ్ళురు గ్రామంలో 90 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, 85 లక్షలు ఖర్చుతో సైడ్ కాలువ నిర్మించామని, 83 లక్షల ఖర్చుతో సచివాలయం,రైతు భరోసా కేంద్రాలు నిర్మించామన్నారు. మొగళ్ళురు గ్రామానికి శాశ్వత పరిష్కారం కింద సిమెంట్ రోడ్డును కోటి 13 లక్షల నిధులు వెచ్చించి పూర్తి చేశామన్నారు. 9 కోట్ల 26 లక్షల రూపాయల నిధులను గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు ఖర్చు చేశామన్నారు . వైయస్సార్ పెన్షన్ ను 3000 రూపాయలకు పెంచి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అత్యధిక శాతం ఇస్తున్న రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం అన్నారు. వాలంటీర్లు ఇంటికి వచ్చి ఒకటో తారీకు నే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు భరోసా పథకం క్రింద 4 విడతల్లో 12,500 వంతున 50 వేల రూపాయలు జమ చేస్తామని చెప్పి దానికి అదనంగా ముఖ్యమంత్రి అయిదు విడతల్లో 67,500 చెల్లించి రైతులకు అండగా నిలిచారన్నారు. ఇదే విధంగా కాపు నేస్తం, టైలర్లు, రజకులకు, బీసీ నేస్తం సంఘ బంధాల వారి బకాయిలను తీర్చడంలో, ఆరోగ్యశ్రీ అమలులో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. కరోనా కష్టకాలంలో సర్వేపల్లి నియోజకవర్గంలో బియ్యం, రేషన్ పంపిణీ చేశామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు 18 వేల కుటుంబాలకు రైతుల సహాయ సహకారాలతో 25 కిలోల బియ్యం, ఒక కేజీ నూనె, కాయగూరలు వంటివి పంపిణీ చేశామన్నారు మీ ఇంటి బిడ్డగా సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతుంటానని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు ఎంపీడీవో నగేష్ కుమారి,తాసిల్దార్ వీర వసంత కుమార్, గ్రామ సర్పంచ్ ఆకుల లక్ష్మి ,ఎం.పీ.పీ. కందుకూరు సుబ్బరాయుడు, జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, ఎం.పీ.టీ.సీ. శ్రీమతి చెన్నూరు విజయలక్ష్మి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ కోణం బ్రహ్మయ్య, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్నదే మోదీ లక్ష్యం:దువ్వూరు శరత్ చంద్రారెడ్డి.

### అరవపాలెం,మెట్టు,గుణపాడు లలో

### వికసిత భారత్ సంకల్ప్ యాత్ర.



**చిట్టమూరు మేజర్ న్యూస్** ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సమాజంలోని అందరికీ అందించాలని వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రారంభించి, భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పని చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి అన్నారు.బుధవారం చిట్టమూరు మండలంలోని అరవపాలెం,మెట్టు,గుణపాడులలో నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప్ యాత్రలో పాల్గొని ప్రసంగించారు.17 శాఖల మండల స్థాయి అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల ప్రధానమంత్రిగా మోదీ పాలనలో క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు,కేటాయింపులు,వినియోగం తదితర అంశాలపై వివరించి,అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా సబ్సిడీ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలు,వాడకంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చిట్టమూరు పిఏసిఎస్ అధ్యక్షులు మేరిగల మధుసూదన్ యాదవ్, మురళీకృష్ణ భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు,సిబ్బంది,
భాజపా సీనియర్ నాయకులు వెంకట సుబ్బారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి సుంకర రమణయ్య,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి యుగంధర్ రెడ్డి,యువ మోర్చా నాయకులు భాను వర్ధన్ రెడ్డి,అధికారులు పలువురు పాల్గొన్నారు.

# సమర శంఖారావానికి సర్వం సిద్ధం

### పట్టణం అంతా పసుపు మయం...

### రా కదలిరా సభా ఏర్పాట్లు పూర్తి....

### అడుగడుగునా భారీ ఫ్లెక్సీలతో బాబుకి స్వాగత ఏర్పాట్లు...

### తోరణాలతో పట్టణాన్ని పసుపుమయం చేసిన

### కురుగొండ్ల...మస్తాన్ యాదవ్



**వెంకటగిరి మేజర్ న్యూస్** తెలుగుదేశం అధినేత చంద్రబాబు 'రా కదిలిరా ! బహిరంగ సభకి నేడు వెంకటగిరి పట్టణంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. వెంకటగిరి ఇంచార్జ్ కురుగొండ్ల, రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ యాదవ్ లు పోటా పోటీగా అధినేతకు స్వాగత ఏర్పాట్లు చేయడంతో పట్టణమంతా పసుపు మయం అయ్యింది. తెలుగుదేశం పిలుస్తోంది 'రా కదలిరా' బహిరంగ సభలు విజయవంతం కావడంతో నేడు ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి పట్టణంలో నిర్వహించే బహిరంగ సభను రెట్టింపు ఉత్సాహంతో నిర్వహించేందుకు తెలుగుదేశం శ్రేణులు ఉరకలేస్తున్నాయి. బాబు సభ కోసం దాదాపు సభ కోసం 8 ఎకరాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి నెల్లూరు, తిరుపతి, చిత్తూరు సరిహద్దు జిల్లాల నుంచి టీడీపీ కార్యకర్తలు అభిమానులు సుమారు లక్ష మంది పైన వస్తారని అంచనా వేస్తున్నారు. పార్టీ అంచనా ప్రకారం లక్షమంది కార్యకర్తలు సభలో పాల్గొనేలా భారీగా ఏర్పాట్లు చేశారు. సమర శంఖారావ సభకి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం శ్రేణులు వస్తున్నారని అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యకర్తలు, అభిమానులు ఆశీనులు అయ్యేందుకు సర్వం సిద్ధం చేశారు. వాహనాలు నిలిపేందుకు ఏ ఎం సి గోడౌన్, గురుకుల పాఠశాల, ఘోషా హాస్పిటల్, జెడ్ పి గ్రౌండ్, స్థలాలను ఏర్పాటు చేశారు. బాబు పర్యటన సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సంస్కరణల సృష్టికర్త స్వర్గీయ ఎన్టీఆర్.



**ముత్తుకూరు జనవరి 18 (మేజర్ న్యూస్)** సంస్కరణల సృష్టికర్త స్వర్గీయ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గురువారం కృష్ణపట్నం, ముత్తుకూరు, నేలటూరు ప్రాంతాల్లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను పార్టీ నాయకత్వం నిర్వహించింది. కృష్ణపట్నంలో రక్త దాన శిబిరంతోపాటు ముత్తుకూరు మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టింది. కృష్ణపట్నం జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరుకాగా ఆయనతోపాటు సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, తెలుగు అధ్యక్షులు మునిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు రాగాల శివకృష్ణ, మత్స్య కార కమిటీ విభాగం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు , పట్టణ అధ్యక్షులు బోలి గర్ల శ్రీనివాస్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు వై కోదండ రామయ్య, పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు హాజరయ్యారు. ఎన్టీఆర్ చిత్రపటానికి సోమిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలు పై మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**వింజమూరు మేజర్ న్యూస్** స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను వింజమూరులో తెలుగుదేశం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి జిల్లా కార్యనిర్వహ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి దంతులూరు వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులే ఋషులవుతారని మహాపురుషులు అవుతారని మహాకవి చెప్పినట్లుగా ఎన్టీఆర్ జీవితంలో అది జరిగింది సాధారణ రైతు కుటుంబంలో పుట్టి కార్యక్రమంలో అనితర సాధ్యమైన అనన్య సామాన్యమైన నటన వైద్యుత్యంతో వెండితెర ధ్రువతారగా తెలుగు ప్రజల ఇలవేల్పుగా విశ్వవిఖ్యాత నటసార్వభౌమునిగా నిలిచాడు తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఆయన తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే అధికారాన్ని చేపట్టి న ఘనత ఆయనకే దక్కింది కాంగ్రెస్ నేతల తొలి ప్రాంతీయ పార్టీ ముఖ్యమంత్రిగా అనేక సంక్షోభాలను ఆటుపోట్లను తట్టుకొని సంక్షేమం అభివృద్ధి సమపాళ్లల్లో అమలు చేసిన ఘనుడుగా తెలుగు వారి గుండెల్లో దైవంగా నిలిచాడన్నారు అదేవిధంగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని సాధిస్తుందని అందుకు ప్రతి ఒక్కరు శాయశక్తుల కృషి చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ శ్రీనివాసులు ఏగినేని శ్రీనివాసులు తిరుపతి ఆచారి పి మాల్యాద్రి గూడా నర్సారెడ్డి షేక్ ఖాజావలి జి వెంకటరమణయ్య జి వాసు నాయుడు కొండపల్లి వెంకట నాయుడు చిట్నేని వెంకటేశ్వర్లు పెరుమాళ్ చావా మహేంద్ర చేన్నుపాటి ప్రసాద్ ఇతర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మాలేపాటి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక ఏఎం బేకరీ సెంటర్లో ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద గురువారం 28వ వర్ధంతి సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యం లో కావలి పట్టణ టిడిపి శ్రేణుల సమక్షంలో కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.

ముందుగా టిడిపి కార్యాలయం వద్ద నుంచి బయలుదేరి అమర్ రహే ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ వర్ధంతి కార్యక్రమానికి తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. మహానుభావులు యుగానికి ఒక్కరే పుడతారని, అలాంటి అరుదైన కోవకి చెందిన మహానుభావుడు తారకరాముడని, అన్నా అని కోట్ల మందితో పిలిపించుకోవడం ఆయనకే సాధ్యమైందని, ఆ చరిత్రకారుడు, యుగపురుషుడు శ్రీ నందమూరి తారకరాముని వర్ధంతి రోజున వారి దివ్య స్మృతిలో అనుక్షణం వారిని స్మరిస్తూ తెలుగుదేశం పార్టీ వారి ఆశయాలను కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. అలాగే వచ్చే ఏడాది తెలుగుదేశం పార్టీ అధికారంలో ఈ వర్ధంతి వేడుకలను మరింత అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఇంచార్జ్ సుబ్బానాయుడు తెలిపారు.

# మనదేశ యువతే మన జాతీయ సంపద.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో రెక్టాస్ జాతీయ యువజన దినోత్సవం ముగింపు సందర్భంగాయువత సంకల్పిస్తే దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దగలరని రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం రెడ్ క్రాస్ భవనంలో జాతీయ యువజన దిన వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, యువత సన్మార్గంలో పయనించే విధంగా విద్యావిధానాలు ఉండాలని, ప్రతీ విద్యాసంస్థలో యన్ సి సి, యన్ యస్ యస్, జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ లలో ఎదో ఒక విభాగం తప్పనిసరి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అభయం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ, సేవా మార్గంలో పయనించే యువతకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, యువజన వారోత్సవాలలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో 5 రక్తదాన శిబిరాలు నిర్వహించి 200 యూనిట్ల రక్తం సేకరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా అవార్డు పొందిన శ్రీచైతన్య డిగ్రీ కళాశాల అధ్యాపకుడు పేరూరి సాయితేజ, కలిగిరి మండల రెడ్ క్రాస్ చైర్మన్ ఆవుల శ్రీనివాసులరెడ్డి, టీమ్ సేవియర్స్ ప్రణీత్, రమణ్ సుందర్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మరియు ఇతర సేవా సంస్థల ప్రతినిధులు దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు,కలికి శ్రీహరిరెడ్డి, డాక్టర్ రేవంత్ కుమార్, హరినారపరెడ్డి, కీర్తి, మంగళగిరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం






**పొదుపు మహిళలకు వడ్డీ**

**- జిల్లాలో 6626 మంది లబ్ధిదారులకు**

**రూ.88.34 లక్షలు జమ**

**-జిల్లా కలెక్టర్ హరినారాయణన్**

**నెల్లూరు, (కలెక్టరేట్ )మేజర్ న్యూస్** నవరత్నాలు పేదలందరికి ఇళ్లు పథకంలో భాగంగా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.35వేలు అదనపు రుణం పొందిన పొదుపు మహిళలకు వారు చెల్లించిన పావలా వడ్డీ మొత్తాన్ని తిరిగి వారి ఖాతాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి జమ చేశారు. ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా కలెక్టర్ హరినారాయణన్, డిఆర్‌వో లవన్న, హౌసింగ్ పీడీ నాగరాజు, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ సొంతంగా ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పెద్దఎత్తున ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. ఉచితంగా స్థలాలు కేటాయించి అన్ని మౌలిక వసతులు సమకూర్చి ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు నగదు అందజేస్తున్నట్లు చెప్పారు. పొదుపు గ్రూపుల్లోని మహిళలకు అదనంగా మరో 35వేలు రుణాన్ని అందించగా, ఆ రుణానికి చెల్లించిన పావలా వడ్డీని కూడా తిరిగి వారి ఖాతాలకు ముఖ్యమంత్రి జమ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 42వేల మంది మహిళలకు రూ.35వేలు రుణాలు అందించామని, వారిలో మొదటివిడతగా 6626 మంది లబ్ధిదారులకు రూ.88.34 లక్షలు వడ్డీని తిరిగి వారి ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు. జిల్లా మొత్తం సుమారు 90వేల ఇళ్లను నిర్మిస్తున్నామని, ఇందులో ఇప్పటికి 20వేలు ఇళ్లు పూర్తి కావచ్చాయని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకుని తమ సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. తొలుత వడ్డీ రీయింబర్స్‌మెంటు చెక్కును కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు.

## బెల్లంకొండ కుటుంబాన్నీ పరామర్శించిన పసుపులేటి సుగుణమ్మ.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులైన పసుపులేటి సుగుణమ్మ గురువారం కావలి పట్టణంలో 32వ వార్డులో నివాసం ఉండే బెల్లంకొండ రాజేశ్వరి అనే మహిళకు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పసుపులేటి సుగుణమ్మ వారి గృహానికి వెళ్లి వారి పరిస్థితులను గమనించి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు అనంతరం మాట్లాడుతూ, కావలి పట్టణ ప్రజలకు ఎల్లవేళలా పసుపులేటి కుటుంబం తోడుగా ఉంటుందని ట్రస్ట్ సభ్యులు అండగా ఉంటారని తెలిపారు. ఆర్థిక సహాయం పొందిన బెల్లంకొండ రాజేశ్వరి కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపారు.ం

## మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఎన్టీఆర్ వర్ధంతిలో పాల్గొన్న కావ్య.



**కావలి మేజర్ న్యూస్:**కావలి ప్రముఖ పారిశ్రామిక వేత్త, టిడిపి నాయకులు కావ్య కృష్ణారెడ్డి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నారా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి గురువారం వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న కావ్య కృష్ణారెడ్డి. అనంతరం చంద్రబాబు నాయుడు కావ్య కృష్ణారెడ్డిని అభిమానం పలకరించి రాజకీయం, మారుతున్న పరిణామాల గురించి కొద్దిసేపు చర్చించుకున్నారు. అనంతరం కావ్య ఎన్టీఆర్ వర్ధంతికి ఘన నివాళులు అర్పించారు.

## వాకాడు లో ఘనంగా ఎన్ టీ ఆర్ కు నివాళులు



**వాకాడు మేజర్ న్యూస్**వాకాడు అశోక్ పిల్లర్ సెంటర్ లో గురువారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్ టీ రామారావు 28 వ వర్ధంతి సందర్భంగా ఎన్ టీ ఆర్ చిత్ర పటానికిటీడీపీ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వాకాడు లోని ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు కోట శ్రీనివాసులు, మామిడి గోవిందయ్య, దోసకాయల కృష్ణమూర్తి,తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, తుమ్మల మోహన్ నాయుడు, రమణయ్య,మన్నేపల్లి గోపాల్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.